13

# సువార్త చరిత్ర

## లేక యేసు క్రీస్తు యొక్క వ్యక్తిగతమైన గురి, మరియు పని, క్రీ.పూ. 5 - క్రీ.శ. 30[1]

### పరిచయం

**1. క్రీస్తు బైబిలు చరిత్రలో ప్రధాన పాత్రధారి.** – బైబిలు గీతలన్ని క్రీస్తువైపు ఏకాభిముఖమై యుంటాయి. సర్పం తలను చితుక ద్రొక్కు "స్త్రీ సంతానంగా" వాగ్దానం చేయబడినవాడును (ఆది. 3:15); భూలోకంలోని సమస్త జనములను ఆశీర్వదించు అబ్రాహాము నిబంధన "సంతానమును" (ఆది. 12:1-3) ఆయనే. అన్యదేవతారాధనకు అనుగుణముగానుండు పితరుల, యూదుల శతాబ్దాలుగా కొనసాగిన బలులు తమకు తాముగా గంభీరమైన ప్రాముఖ్యతను కలిగియున్నాయి. పాపమును గూర్చిన సార్వత్రికమైన భావనే జీవ బలిలో వ్యక్తపరచబడింది, సమాధానానికిని, క్షమాపణకును సంబంధించిన మానవ హృదయపు పరితాపకరమైన విలాపము కూడా అందులోనే వ్యక్తపరచబడింది. అయితే హెబ్రీ యాజకత్వము మరియు వారి బలుల ప్రాధాన్యత మాదిరితో కూడిన భావనను స్థాపిస్తున్నాయి. మందకొడిగా నడిచిన శతాబ్దాల పదములో మానవాళి విమోచనకొరకు దేవత్వపు బలికి అత్యధికంగా అవి చూపుతునే ఉన్నాయి: అంటే, "లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" వైపుకు అవి ఎక్కువగా నడిపిస్తున్నాయి (యోహాను 1:29). ఈ విధంగా అసంఖ్యాకములగు విధానాల గీతలు క్రీస్తు శిరస్సుపై కేంద్రీకృతంగా వచ్చి వాలతాయి. అదే విధంగా క్రొత్త నిబంధన వెనుకకు మరలి క్రీస్తుకు సాగుతాయి. మనం క్రీస్తును ప్రకటిస్తాం, క్రీస్తునందు విశ్వాసముంచుతాం, క్రీసును ఒప్పుకొంటాం, క్రీస్తులోనికి బాప్తిస్మం పొందుతాం, క్రీస్తు పునరుత్థానానికి జ్ఞాపకార్థంగా నిలిచిన దినాన ఆయన మరణాన్ని జ్ఞాపకం చేసికొనడానికి ప్రభురాత్రి భోజనాన్ని ఆచరిస్తాం. బైబిలు పుస్తకాలన్నిటిని ఏకంగా బంధించే తొగురు దారము క్రీస్తునందలి విమోచనము.

**2. ప్రపంచ చరిత్రకు క్రీస్తు తాళపు చెవియైయున్నాడు.** – యేసు జననము ఇరుసువంటి సంఘటనగా ఉంది. ఆయన రాకడకు దైవికమైన సిద్ధపాటు జరిగింది మరియు హెబ్రీ జాతి భద్రపరచబడింది; అలెగ్జాండరు విజయము, గ్రీకు భాష విస్తరణ; రోమా సామ్రాజ్యముయొక్క అభివృద్ధి దాని చట్టములు, రోడ్లు, నాగరికత; వారి పవిత్ర లేఖనములతో చెదరియున్న యూదులు పులిపిండివంటి ప్రభావముగల గ్రీకు తత్వశాస్త్ర

ప్రభావము; అన్యదేవతలయందలి విశ్వాస క్షీణత, తూర్పునుండి గొప్ప రాజులేస్తాడనే బహు విస్తారంగా వ్యాపించిన ఎదురు చూపు అనేవి ఆ సంసిద్ధతలో భాగాలుగా నిలిచి ఉన్నాయి. క్రైస్తవ్యం తన రక్తనాళాలలోనికి సంపూర్తిగా ప్రవహించేంతవరకు దాన్ని అంగీకరించేవరకు రోమా ప్రభుత్వము కొనసాగడం అకస్మాత్తుగా జరిగిన సంభవం కాదు. దాని భూభాగాలను శిథిలాలతో ముంచివేసిన అనాగరికులకు అది దాన్ని పంపింది. అయితే లోకం గమ్యాన్ని రూపుదిద్దగల బలీయమైన జనములు వారికి పుట్టినవారే.

**3. చరిత్రకు మూలములు.** – నాల్గు చిన్న జ్ఞాపకార్థాలు మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలని పిలువబడతాయి.

ఎ. **మత్తయి** (లేవి) యేసు శిష్యుడైయుండడానికి అతడు సుంకరి లేక పన్ను వసూలు చేసే ఉద్యోగాన్ని వదలుకున్నాడు (మత్తయి 9:9; మార్కు 2:14). తరువాత అతడు పన్నిద్దరు అపొస్తలులలో ఒకడుగా అంగీకరింపబడ్డాడు (మత్తయి 10:3). అతడు ప్రత్యేకించి యూదులకు వ్రాశాడు. (1) పాత నిబంధన ప్రవచనాలను అతడు అరవైయయిదు సార్లు కోట్ చేశాడు. మత్తయి ఒకే అధ్యాయంలో చూడు: 2:5, 6, 15, 17, 23. (2) యెరూషలేమునకు అతని అభిమాన నామము “పరిశుద్ధ పట్టణము” (4:5; 24:15; 27:53). ప్రభువైన యేసును “దావీదు కుమారుడని” ఎనిమిది సార్లు సంబోధించాడు (1:20; 9:27; 12:23), వగైరాలు.

బి. **మార్కు** ప్రభువైన యేసు వ్యక్తిగతమైన శిష్యుడుకాడు గాని పేతురుచే మార్చబడినవాడు (1 పేతురు 5:13), పౌలుకు జతగా పనిలో ఉన్నవాడు (అపొ. 13:5; అపొ. 12:25తో పోల్చి చూడు; 2 తిమోతి 4:11). యూదేతర పాఠకులకు అతడు వ్రాసినట్టు తెలుస్తుంది, ఎలాగంటే పాత నిబంధననుండి కేవలం కొన్ని సార్లు మాత్రమే అతడు కోట్ చేశాడు, యూదుల ఆచారాలలో కొన్నింటిని మాత్రమే అతడు ప్రస్తావించాడు (2:18; 13:3; 14:12).

సి. **లూకా** ప్రభువైన యేసు యొక్క వ్యక్తిగతమైన శిష్యుడు కాడు (1:1–4). అతడు ఒక వైద్యుడు (కొలస్సీ. 4:14), మరియు తొలిగా అతడు పౌలుతో జత ప్రయాణికుడుగా కన్పిస్తాడు (అపొ. 16:10). (మరియు కార్యగ్రంథంలో “మేము” అనే యితర లేఖన భాగాలు.)

డి. **తొలి అయిదుగురు శిష్యులలో యోహాను ఒకడు** (1:35–51). అతడు అపొస్తలుడుగా స్వీకరింపబడ్డాడు (మత్తయి 10:2), “యేసు ప్రేమించిన శిష్యుడు” అని అతడు సూచింపబడ్డాడు (13:23; 19:26; 20:2). ఆదిలో అతడు చేపలు పట్టువాడు (లూకా 5:1–11).

మత్తయి, లూకాలు ప్రభువైన యేసు జననము, బాల్యమును గూర్చిన సంగతులు తెలిపారు. మార్కు స్నానికుడైన (యోహాను) పరిచర్యతోను, ప్రభువైన యేసు బాప్తిస్మముతోను ఆరంభించాడు. తక్కినవారు మృతిపొందిన చాలా కాలం తరువాత వ్రాసిన యోహాను, యితరులిచ్చిన వివరాలను వదలి, మార్పు పొందిన వారిని తన రచనలో చేర్చాడు. ఆయన జననము, బాప్తిస్మము, శోధన, కొండమీద ప్రసంగము, ఉపమానాలు, రూపాంతరము, ప్రభురాత్రి భోజనము, మరియు గెత్సెమనే వేదన అనే వాటిని

వదిలివేశాడు. మొదటి మూడు వివరాలలో ఒకే విధంగా ఉన్నందున వాటిని సినాప్టిక్స్ అని పిలుస్తారు.

సూచన

[1]An alternate date, from another way of dating, for this Period is B.C. 2-A.D. 33.